# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం

**1.** 2019 అక్టోబరు 28 నుంచి నవంబరు 22 వరకు ప్రపంచ రేడియో కమ్యూనికేషన్ సదస్సు (డబ్ల్యూఆర్‌సీ-19)ను ఏ దేశంలోని షర్మ్ అల్ షేక్‌లో నిర్వహించనున్నారు?

1) ఈజిప్ట్ 2) సౌదీ అరేబియా

3) యూఏఈ 4) ఇండోనేషియా

**2.** ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సంస్థలు - సంబంధిత దేశాలకు సంబంధించి సరైన జతలను గుర్తించండి.

ఎ) ఎరిక్సన్ I) స్వీడన్

బి) నోకియా II) ఫిన్లాండ్

సి) శామ్‌సంగ్ III) దక్షిణ కొరియా

డి) హువావై IV) చైనా

1) ఎ-II, బి-I, సి-III, డి-IV 2) ఎ-I, బి-II, సి-III, డి-IV

3) ఎ-I, బి-II, సి-IV, డి-III 4) ఎ-IV, బి-II, సి-III, డి-I

**3.** భారత సైన్యం ఏ దేశ సైన్యంతో కలిసి మణిపూర్, నాగాలాండ్, అసోంలలో కార్యకలాపాలు సాగిస్తున్న తీవ్రవాద ముఠాల స్థావరాలను పెద్దసంఖ్యలో ధ్వంసం చేసింది? (ముష్కరుల ఆట కట్టేందుకు 'ఆపరేషన్ సన్‌రైజ్' పేరిట ఇరుదేశాల సైన్యాలు సంయుక్త ఆపరేషన్‌ను చేపట్టాయి.)

1) భూటాన్ 2) బంగ్లాదేశ్

3) మయన్మార్ 4) నేపాల్

**4.** పాకిస్థాన్ నిఘా సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) నూతన అధిపతిగా ఎవరు నియమితులయ్యారు?

1) లెఫ్టినెంట్ జనరల్ ఆసిమ్ మునీర్

2) లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ సమద్

3) లెఫ్టినెంట్ జనరల్ ఫైజ్ హమీద్

4) లెఫ్టినెంట్ జనరల్ జలీల్ ఖాన్

**5.** ఏ దేశ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ముర్సీ (67) విచారణను ఎదుర్కొంటూ కోర్టు హాల్లో గుండె పోటుతో అకస్మాత్తుగా మరణించారు?

1) ఇండోనేషియా 2) పాకిస్థాన్

3) ఇరాన్ 4) ఈజిప్ట్

**6.** 'ప్రపంచ జనాభా దృశ్యం - 2019 విశేషాలు' పేరిట ఐరాస ఆర్థిక సామాజిక వ్యవహారాలకు చెందిన జనాభా విభాగం ప్రచురించిన నివేదిక ప్రకారం ప్రపంచ జనాభా 2050 నాటికి ఎంతకు చేరనుంది? (ప్రస్తుత జనాభా 770 కోట్లు)

1) 870 కోట్లు 2) 970 కోట్లు

3) 1070 కోట్లు 4) 1100 కోట్లు

**సమాధానాలు:** 1-1, 2-2, 3-3, 4-3, 5-4, 6-2.





www.eenadupratibha.net

## జాతీయం

**1.** రెండోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్రమోదీ తొలి విదేశీ పర్యటనకు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి.

ఎ) 2019 జూన్ 8న మాల్దీవుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు దేశాలు ఆరు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. అక్కడి చారిత్రక ఫ్రైడే మసీదు (హుకురు మిస్కీ) పరిరక్షణకు భారత్ సహకరించనుంది.

బి) మాల్దీవుల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి, ఆ దేశ క్రికెట్ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు భారత్ అంగీకరించింది. కొచ్చి (కేరళ) నుంచి మాలే సమీపంలోని కుల్హుధుఫుషికి ప్రయాణ, కార్గో నౌకలను ప్రారంభించడానికి ఒప్పందం కుదిరింది. మాల్దీవుల్లో రూపే కార్డు చెల్లుబాటయ్యేలా అంగీకారం లభించింది.

సి) ప్రధాని మోదీ జూన్ 9న శ్రీలంకలో పర్యటించారు. శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేనతో సమావేశమయ్యారు.

డి) కొలంబోలోని ఇండియా హౌస్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. ఆయన 2015, 2017 సంవత్సరాల్లో కూడా శ్రీలంకలో పర్యటించారు.

1) ఎ మాత్రమే  2) ఎ, బి మాత్రమే  3) సి, డి మాత్రమే  4) అన్నీ

**2.** అమెరికా నుంచి దిగుమతయ్యే ఎన్ని వస్తువులపై భారత్ భారీగా సుంకాలు పెంచింది? (ఈ పెంపు 2019 జూన్ 16 నుంచి అమల్లోకి వచ్చింది. భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తులపై అమెరికా సుంకాల పెంపు, భారత్‌కు ఉన్న వాణిజ్య ప్రాధాన్య హోదా జీఎస్పీ తొలగింపు వంటి పరిణామాల నేపథ్యంలో భారత్ ఈ చర్యకు దిగింది. ఈ పెంపుతో భారత్‌కు 217 మిలియన్ డాలర్ల ఆదాయం అధికంగా సమకూరనుంది.)

1) 24  2) 26  3) 28  4) 30

**3.** 2019 జూన్ 15న దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ అయిదో సమావేశానికి హాజరుకాని ముఖ్యమంత్రి ఎవరు? (ఈ సమావేశంలో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్ష ఉపన్యాసం చేశారు. భారత్‌ను 2024 నాటికి 5 లక్షల కోట్ల డాలర్లు సుమారు రూ. 350 లక్షల కోట్లు ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ ప్రకటించారు.)

ఎ) తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు

బి) పశ్చిమ్ బంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

సి) పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్

డి) హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్

1) ఎ మాత్రమే  2) ఎ, బి మాత్రమే

3) ఎ, బి, సి మాత్రమే  4) అందరూ

**సమాధానాలు:** 1-4, 2-3, 3-4.

## రాష్ట్రీయం

**1.** ఆంధ్రప్రదేశ్ మంత్రులు - శాఖలకు సంబంధించిన సరైన జతలను గుర్తించండి.

ఎ) మేకతోటి సుచరిత  I) ఆర్థిక, ప్రణాళిక, అసెంబ్లీ వ్యవహారాలు

బి) పాముల పుష్పశ్రీవాణి  II) హోంశాఖ, విపత్తు నిర్వహణ శాఖ

సి) తానేటి వనిత  III) గిరిజన సంక్షేమ శాఖ

డి) బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి  IV) మహిళా, శిశు సంక్షేమ శాఖ

1) ఎ-I, బి-IV, సి-III, డి-II  2) ఎ-III, బి-II, సి-IV, డి-I

3) ఎ-II, బి-IV, సి-III, డి-I  4) ఎ-II, బి-III, సి-IV, డి-I

**2.** ప్రముఖ విద్యావేత్త, గ్రామీణ భారత అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన డాక్టర్ భాగవతుల వెంకట పరమేశ్వరరావు (86) ఇటీవల ఎక్కడ మరణించారు? (ఈయన 1967లో అమెరికాలో న్యూక్లియర్ సైన్స్‌లో పీహెచ్‌డీ పూర్తిచేశారు. బార్క్‌లో రిసెర్చ్ అసోసియేట్‌గా కొన్నాళ్లు పనిచేశారు. అనంతరం 1976లో భాగవతుల ఛారిటబుల్ ట్రస్ట్ - బీసీటీను ప్రారంభించి విద్యతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగులు, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ, ఆరోగ్య సేవలు, వ్యవసాయ పరిశోధన, బీడు భూములను సాగులోకి తేవడం లాంటి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను నిర్వహించారు.)

1) హైదరాబాద్ 2) విశాఖపట్నం 3) కరీంనగర్ 4) విజయవాడ

**3.** TSREDCO (టీఎస్‌రెడ్కో) పూర్తి రూపం ఏమిటి?

1) తెలంగాణ స్టేట్ రీజనల్ ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

2) తెలంగాణ స్టేట్ రిహాబిలిటేషన్ అండ్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కమిటీ

3) తెలంగాణ స్టేట్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

4) తెలంగాణ స్టేట్ రీజనల్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**4.** దేశంలోనే తొలిసారిగా ప్రయోగాత్మకంగా బీటెక్ స్థాయిలోనే కృత్రిమ మేధపై కోర్సును 2019 విద్యా సంవత్సరం నుంచి ఏ సంస్థ ప్రారంభించింది?

1) ఐఐటీ లఖ్‌నవూ 2) ఐఐటీ కాన్పూర్

3) ఐఐటీ ఖరగ్‌పూర్ 4) ఐఐటీ హైదరాబాద్

**5.** 2019 జూన్ 17న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్నో స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు? (రాష్ట్ర గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ నరసింహన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.)

1) 70 2) 80 3) 90 4) 100

**సమాధానాలు:** 1-4, 2-2, 3-3, 4-4, 5-2.

## ఇతరాలు

**1.** భారత నూతన విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జయశంకర్ తొలి విదేశీ పర్యటనలో భాగంగా ఏ దేశాన్ని సందర్శించారు? (ఈ దేశ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యెల్ వాంగ్‌చుక్, ప్రధానమంత్రి లోటయ్ షెరింగ్, విదేశీ వ్యవహారాల మంత్రి తంది దోర్జీలతో జయశంకర్ సమావేశమయ్యారు.)

1) థాయ్‌లాండ్ 2) జపాన్ 3) భూటాన్ 4) మలేషియా

**2.** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని (వరల్డ్ బ్లడ్ డోనర్స్‌డే) ఏ రోజున నిర్వహిస్తారు? (2019లో సేఫ్ బ్లడ్ ఫర్ ఆల్ అనే నినాదంతో దీన్ని నిర్వహించారు.)

1) మార్చి 14 2) ఏప్రిల్ 14 3) మే 14 4) జూన్ 14

**3.** ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ఇటీవల ఏ రాష్ట్రంలోని 2,100 మంది రైతుల రుణాలను చెల్లించి, వారందరినీ రుణ విముక్తుల్ని చేశాడు?

1) బిహార్ 2) మధ్యప్రదేశ్ 3) కర్ణాటక 4) మహారాష్ట్ర

**4.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) ఫోర్బ్స్ మ్యాగజీన్ విడుదల చేసిన ప్రపంచంలోని 2000 అతిపెద్ద సంస్థల జాబితాలో భారత్‌కు చెందిన 57 కంపెనీలు చోటు దక్కించుకున్నాయి.

బి) మొత్తం జాబితాలో ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా (ఐసీబీసీ) వరుసగా ఏడో ఏడాదీ అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత వరుసగా జేపీ మోర్గాన్, చైనా కన్‌స్ట్రక్షన్ బ్యాంక్, అగ్రికల్చరల్ బ్యాంక్ ఆఫ్ చైనా, బ్యాంక్ ఆఫ్ అమెరికాలు నిలిచాయి.

సి) భారత సంస్థల్లో తొలి ర్యాంకులో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ అంతర్జాతీయంగా 71వ స్థానంలో నిలిచింది. చమురు రంగంలో 11వ స్థానం లభించగా, రాయల్ డచ్ షెల్ మొదటిస్థానంలో నిలిచింది.

డి) వినియోగదారు ఆర్థిక రంగంలో అమెరికన్ ఎక్స్‌ప్రెస్ తొలి స్థానంలో ఉండగా హెచ్‌డీఎఫ్‌సీ ఏడో ర్యాంకులో నిలిచింది. మొత్తం జాబితాలో హెచ్‌డీఎఫ్‌సీది 332వ స్థానం.

1) ఎ మాత్రమే
2) ఎ, బి మాత్రమే
3) ఎ, బి, సి మాత్రమే
4) పైవన్నీ

**5.** ఇటీవల ఏ దేశానికి చెందిన బ్యాడ్మింటన్ దిగ్గజ క్రీడాకారుడు లీ చాంగ్‌వీ అనారోగ్య కారణాల వల్ల ఆటకు వీడ్కోలు పలికాడు? (తన కెరీర్‌లో 348 వారాల పాటు ప్రపంచ నెంబర్‌వన్ ఆటగాడిగా కొనసాగిన లీ చాంగ్‌వీ ప్రపంచ ఛాంపియన్ షిప్, ఒలింపిక్స్‌ల్లో మూడేసి రజతాలు చొప్పున సొంతం చేసుకున్నాడు.)

1) జపాన్
2) మలేషియా
3) ఇండోనేషియా
4) దక్షిణకొరియా

**6.** చైనాలోని గ్జింగ్‌తాయ్‌లో జరిగిన ఏషియన్ కాంటినెంటల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో బ్లిట్జ్ విభాగంలో విజేతగా నిలిచిన భారతీయుడు?

1) నిహాల్ సరీన్
2) ఎస్ఎల్ నారాయణన్
3) ఎరిగేసి అర్జున్
4) కార్తికేయ మురళి

**సమాధానాలు:** 1-3, 2-4, 3-1, 4-4, 5-2, 6-1.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net